# ఎన్నిక(ల)లు

— పి. ఆర్. ఆచారి

ఎం.పి. రామబ్రహ్మం క్యాబినెట్ మినిష్టర్. అతడు గెలిచినప్పటి నుంచి ఒక్కసారి జిల్లా ముఖం చూడలేదు. మరల ఎలక్షన్లు వచ్చేసరికి రామబ్రహ్మం అదే జిల్లాలోని తన నియోజకవర్గం నుంచి నామినేషన్ వేశాడు.

జిల్లాలోని ప్రజలందరూ ఈసారి రామబ్రహ్మంను ఓడించి బుద్ధిచెప్పాలని నిశ్చయించుకొన్నారు.

ఆ జిల్లాలో వున్న రామబ్రహ్మం ఆప్తులు అతని దగ్గరకు వెళ్ళి "ఈసారి నీవు వేరే ఏదైన నియోజకవర్గం నుంచి పోటీచేస్తే బాగుంటుంది. మన నియోజకవర్గ ప్రజలందరూ నీమీద ఆగ్రహంగా వున్నారు. ఈసారి నీ డిపాజిట్ గల్లంతు అవుతుందేమోనని సందేహం వెలిబుచ్చారు.

వారి మాటలకు రామబ్రహ్మం గలగల నవ్వాడు. అతడి నవ్వుకు బొజ్జ కిందకు, మీదకు కదిలింది. "మీరేం భయపడకండి. వచ్చే వారమే మన జిల్లాకు వస్తున్నాను. అక్కడ మీటింగ్ పెడతాను" మహా విష్ణువు దేవతలకు అభయమిచ్చినట్లు రామబ్రహ్మం తన ఆప్తులకు అభయమిచ్చి పంపాడు.

మూడురోజుల తర్వాత రామబ్రహ్మం నీలి రంగు మారుతీకారులో తాడేపల్లిగూడెం బయలుదేరాడు. రామబ్రహ్మం వస్తున్నాడన్న మాట విని ప్రజలందరూ తమ ఇండ్లలో తలుపులు మూసికొని కూర్చున్నారు. రామబ్రహ్మం మీటింగ్‌కు పట్టుమని పదిమంది వచ్చారు. ఆ జనాన్ని చూసేసరికి రామబ్రహ్మం ఆప్తులకు మతి పోయినట్లయింది. "అయ్యా! ఇప్పటికయిన మించిపోలేదు. మీరు వేరే నియోజకవర్గం నుంచి నామినేషన్ వేస్తే బాగుంటుందేమో?"

రామబ్రహ్మం అడ్డంగా తలూపాడు. "నేను ఇదే ఊరిలో పుట్టాను. ఇదే ఊరిలో చదువుకొన్నాను. ఇదే ఊరి నుంచి పోటీ చేసి గెలిచాను. ఈ ఊరిని వదిలిపెట్టి ఇంకొక దగ్గరికి వెళ్లను"

రామబ్రహ్మం ఆప్తులు అయోమయంలో పడ్డారు.

పదిమంది జనం ముందు ఏవో నాలుగు మాటలు మాట్లాడాడు రామబ్రహ్మం. వారు మౌనంగా ఆ మాటలు విని లేచి వెళ్లిపోసాగారు.

పదిమందిలో ఒకడు రామబ్రహ్మం నీలి రంగు మారుతీకారుకేసి ఆశగా చూసుకొంటూ వెళ్లసాగాడు.


ఈ విషయాన్ని రామబ్రహ్మం పసిగట్టాడు. మెల్లగా ఆ వ్యక్తిని దగ్గరికి పిలిపించి "బాబు! నీ పేరేమిటి?" అడిగాడు.

క్యాబినెట్ మినిష్టర్ మాట్లాడుతున్నాడు అనేసరికి ఆ వ్యక్తి కాస్త వణుకుతూ "రమేష్" అన్నాడు.



26-4-96 ఆంధ్రజ్యోతి వారపత్రిక

# గుర్తింపు కోల్పోయిన గుర్తింపు కార్డులు




ఒక వ్యక్తి నిజంగా ఆ వ్యక్తేనా కాదా అన్నది గుర్తింపు లక్ష్యం! అయితే ఆ లక్ష్యం అలక్ష్యానికి గురైనప్పుడు గుర్తింపునకే దూరమై గుర్తింపు కోల్పోతుంది! సరిగ్గా అదే జరుగుతోంది ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ ఎంతో ఖర్చుతో తయారు చేయ సంకల్పించిన ఓటరు గుర్తింపు కార్డుల విషయంలో!

ఈ పథకం రూపశిల్పుల లక్ష్యం ఉన్నతమైతే పథకాన్ని అమలుచేసే బృహత్తర బాధ్యతను భుజాలకెత్తుకున్న అధికారుల, సిబ్బంది అలసత్వం కారణంగా సదరు ఓటరు మహాశయులకే గుర్తింపు దొరకక వెలవెల బోతున్నాయా గుర్తింపు కార్డులు!

వీడియో ద్వారా చిత్రించి, కంప్యూటర్‌పై ముద్రించిన ఈ గుర్తింపు కార్డుల ఫోటోలు ఫోటో అన్న మాట వింటే చాలు బెంబేలెత్తిపోయేలా చేస్తున్నాయి. అప్పుడే ఓటింగ్ వయసు వచ్చిన ఓ కన్యామణి 'అమ్మా–ఈ ఫోటోలో ఉన్న దెవరే?' అంటూ తల్లిని పట్టుకుని ఓ యక్ష ప్రశ్న వేసేసరికి 'నీదేలే' అని చెప్పబోతూ చటుక్కున ఆ ఫోటో చూసి 'మీ మామ్మ దమ్మా' అంటూ పుటుక్కున బదులిచ్చింది. ఆరేళ్ళ కిందట అంతిమ శ్వాస విడచిన తన అత్తగారు ఇప్పుడు ఇలా కొత్తగా ఫోటో ఎలా తీయించుకోగల్గిందో ఆ అమాయకపు గ్రామీణురాలికి ఎంత బుర్ర గోక్కున్నా తెలియనేలేదు. అసలేం జరిగిందంటే–తన నాయనమ్మ పోలికల్ని కొద్దిగా పుణికి పుచ్చుకున్న ఆ పిల్ల వీడియో ఫోటో దిగేసరికి ఏడు పదుల వయసుకి ఎదిగిపోయి ఆరేళ్ళ కిందట కన్ను మూసిన అత్తగార్ని కోడలికి సాక్షాత్కరింపజేసిందంతే!

పోలికలు కల్గినవారి పాట్లు ఇలా ఉంటే–మిగిలినవారి పరిస్థితి మరోలా ఉంది! కోల మొహం ఉబ్బి గుండ్రంగానూ, గుండ్రపు మొహం కుంచించుకుపోయి అప్పడంలాగా, అప్పడం మొహం ఆనపకాయలా, ఆనపకాయ మొహం బొగ్గుల బస్తాలా రూపాంతరం చెందిపోవడంతో గుర్తింపు కార్డులు ఓటర్ల పాలిట హాస్యబిందువులయ్యాయి.

ఇంక కొసమెరుపుగా–ఒరిజినల్ రూపురేఖా లావణ్యాలను పూర్తిగా కోల్పోయిన ఈ గుర్తింపు కార్డులలోని ఫోటోలు ఎవరు ఎవరో గుర్తించేందుకు అధికార, సిబ్బంది కృపాకటాక్ష వీక్షణ వీడియో కంప్యూటర్ కారణంగా వేరే ఎవరైనా వెళ్ళి ఓటు వేయగల పూర్తి సౌకర్యం కల్గిందని మనందరం ముక్తకంఠంతో అంగీకరించాల్సి వుంటుంది! ఈ మాటను అతిశయోక్తిగా ఎవరైనా కొట్టి పారేయదలచుకుంటే–దయచేసి వారు ముందుగా తమ ఐడెంటిటీ కార్డు కళ్ళరా మరోసారి తిలకించాల్సిందిగా మనవి!

– ఒక ఓటరు

---

“నీకు డ్రైవింగ్ వచ్చా”

“వచ్చు సార్”

“ఆ కారు కాస్తా తీసికొని వెళ్లు”

ఆకాశం విరిగి నెత్తిమీద పడ్డట్లయింది రమేష్‌కు.

“సార్! ...”

“ఏం సందేహించకు రమేష్ ఆ కారు తీసికొనివెళ్ళి నీ ఇష్టమున్నన్నిరోజులు నడుపుకో నా గురించి కొద్దిగా ప్రచారం చేసిపెట్టు. నీకు బోరుకొట్టినప్పుడు కారును మన ఇంటికి పంపు. “మన” అనే పదాన్ని ఒత్తి పలుకుతూ అన్నాడు.

రమేష్ సంతోషంతో కారు తీసుకొని ఈ వార్త ఊరంతా ప్రచారం చేశాడు.

రామబ్రహ్మం ఆవులు రామబ్రహ్మంకేసి పిచ్చివాడిని చూసినట్లు చూసి “నీకేమయిన మతిపోయిందా? ఆ కారును దారినపోయే దానయ్యకు దానం చేశావు” అన్నారు.

రామబ్రహ్మం నవ్వుతూ “మీతో వచ్చే చిక్కు ఇక్కడే. రమేష్ మనకు మొట్టమొదటి ప్రచారకుడు. ఊరంత ఈ వార్త తెలియజేస్తాడు. ఎలక్షన్‌లో గెలవగానే మన కారు మనం తీసుకొంటాం”

రామబ్రహ్మం బుర్రకు మనసులోనే జోహార్లు అర్పించారు అతని బంధువులు.

వారం రోజుల తర్వాత రామబ్రహ్మం మరొక దగ్గర మీటింగ్ పెట్టాడు. ఈసారి మీటింగ్‌కు జనం బాగానే వచ్చారు. రమేష్ మాదిరిగా మాకేమైన లభ్యం అవుతుందేమోనన్న ఆశతో

రామబ్రహ్మం వచ్చిన జనాన్ని చూసి ఆవేశంతో “నేను మీలో ఒకడిని. మీ కష్టాలన్ని నావి. మీకు ఎటువంటి కష్టాలున్నా నాకు తెలియజేయండి. ఇన్నిరోజులు దేశ పరిస్థితులు చేయబట్టి మన గ్రామం గురించి పట్టించుకోలేదు. కాని నా గ్రామ ప్రజలు ఏ కష్టాలున్నా నాకు తెలియజేయండి” అని మొసలి కన్నీరు కార్చాడు.

జనంలో చైతన్యం వచ్చినట్లయింది. తమ బాధలన్ని ఒక లిస్టు రూపకంగా వ్రాసి రామబ్రహ్మంకు ఇచ్చారు. అందులో కొన్ని చిన్న పనులు, నోటిమాటతో అయ్యేటటువంటివి తన పరపతితో చేయించాడు.

గ్రామ ప్రజలందరూ రామబ్రహ్మంను దేవుడిలా చూడసాగారు. మరో వారం రోజులలో గ్రామం మొత్తం రామబ్రహ్మంకు అనుకూలంగా మారింది.

రామబ్రహ్మం ఆవులు “అయ్యా! ప్రజల కోరికలు తీర్చవలసినవి చాలా వున్నవి. ఇవన్నీ ఎప్పుడు తీరుస్తారు” ధర్మసందేహం వెలిబుచ్చారు.

రామబ్రహ్మం నవ్వుతూ “వచ్చే ఎన్నికలసరికి” అన్నాడు.

ఎలక్షన్ల ముందు త్రాగినవాడికి తాగినంత దొడ్డిదారిన సరఫరా అయింది. అడిగినవాడికి అడిగినంత రామబ్రహ్మం చేతిగుండా ఇవ్వబడింది.

ఎలక్షన్ల ఫలితాలు లెక్కించేసరికి దేశం మొత్తం మీద అత్యధిక మెజారిటీతో లోక్‌సభ సభ్యత్వాన్ని గెలుచుకొన్నాడు రామబ్రహ్మం.

మరునాడు రామబ్రహ్మం మారుతీకారును రమేష్ నుండి స్వాధీనం చేసుకొన్నారు పోలీసులు. రామబ్రహ్మం వెళ్లి ఢిల్లీలో పాగా వేశాడు.

రామబ్రహ్మం వచ్చి కోరికలను తీరుస్తాడని ప్రజలందరూ ఎన్నో కలలు కనసాగారు. “ఎన్నికల వరకే ఎన్నో కలలు” మళ్లీ ఎన్నికల వరకు ఈ కలలకు వాయిదా పెట్టాలనుకొనే విషయాన్ని ఆలస్యంగా గ్రహించారు ఆ ఊరి గ్రామ ప్రజలు.

పి.ఆర్. చారి